# బిజినెస్ పర్సన్ ఆఫ్ ద ఇయర్

గంగడి మధుకర్

ప్రతి వ్యక్తి జీవితంలో కీలకమైంది ఆరోగ్యం.
ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. మందులు వాడాల్సిన పరిస్థితి.
నిత్యావసరంగా మారిన ఔషధాలను నమ్ముకుని ముందుకెళ్తున్నారు గంగడి మధుకర్.

సెప్టెంబర్ 20, 1967 న హైదరాబాద్‌లో వీరారెడ్డి, సుగుణాదేవీ దంపతులకు జన్మించారు మధుకర్.
శ్రీవేంకటేశ్వరా యూనివర్సిటీలో మెడిసిన్ చదివిన మధుకర్.. హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ కోసం అమెరికా వెళ్లారు.
అమెరికాలోని వాటన్ స్కూల్‌లో హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ పూర్తి చేశారు.

2006 లో తిరిగి వచ్చి హైదరాబాద్‌లో తొలి మెడ్‌ప్లస్ స్టోర్‌ను ప్రారంభించారు. అప్పటికి ఈ రంగంలో బోలెడంత పోటీ. అయినా వెనక్కి చూడకుండా ప్రయత్నించారు మధుకర్.

తక్కువ ధర, కచ్చితమైన నాణ్యత, కావాల్సిన ఔషధం..
ఈ విషయాల్లో ఎలాంటి రాజీపడకుండా వ్యాపారాన్ని నడిపించారు.
ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ఇతర రాష్ట్రాల్లోకి విస్తరించారు.
ఇప్పుడు 7 రాష్ట్రాల్లో మెడ్‌ప్లస్‌కు ఉన్నవి ఏకంగా 1350 స్టోర్లు.
రోజుకు 6 లక్షల మెడిసిన్స్ విక్రయిస్తారు.
దేశంలో అపోలో తరువాత రెండో అతిపెద్ద ఔషధ విక్రయ కేంద్రం కూడా మెడ్‌ప్లసే.
ఒక్క మెడిసిన్సే కాదు, క్లినికల్ ల్యాబ్ సేవలను అందుబాటులోకి తెచ్చారు.
హెల్త్ కేర్ సేవలు అందించడంతో తక్కువ టైంలో ఎక్కువ మందికి చేరువయ్యింది మెడ్ ప్లస్.
ఇదే కాకుండా కళ్ళజోళ్ల వ్యాపారాన్ని కూడా ప్రారంభించారు మధుకర్.
సొంతంగా MHS పేరుతో ప్రైవేట్ కంపెనీల లేబుల్ మెడిసిన్స్ అమ్మకానికి శ్రీకారం చుట్టారు.
ఇవి మొత్తం మెడిసిన్ అమ్మకాల్లో 4 నుంచి 5 శాతం దాకా ఉన్నాయి. ఇవి కూడా మెడ్ ప్లస్ సక్సెస్‌కు కారణం.
ఈ సక్సెస్ ఫార్ములా వల్లనే టివిఎస్ క్యాపిటల్, ఇండియా వెంచర్ ట్రస్ట్ ఫండ్ లాంటి బడా ఇన్వెస్టర్లు ఈ

మెడిచైన్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారు. ఇదేకాదు గార్మెంట్స్, ఫర్నీచర్ బిజినెస్‌లోకి కూడా ఎంటర్ అయ్యి తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు మధుకర్ గంగడి.